తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట

జోగులాంబ గద్వాల

వనపర్తి | నారాయణపేట

నాగర్ కర్నూల్

సోమవారం

23 మార్చి 2026

పేజీలు : 12

Follow :



# పడకేసిన పారిశుద్ధ్యం

- సర్వీస్ రోడ్ లన్నీ మురికి కూపాలే..
- చర్యలు చేపట్టని అధికారులు
- పాలకుల, అధికారులపై మండిపడుతున్న ప్రజలు
- దోమలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- సంగారెడ్డి గోకుల్ నగర్, ప్రగతినగర్ సర్వీస్ రోడ్డుపై అస్తవ్యస్తంగా వ్యర్థాలు
- నెలల తరబడి అలాగే ఉంటున్న వ్యర్థాలు
- పట్టించుకోని సంబంధిత అధికారులు

**సంగారెడ్డి ప్రతినిధి, మార్చి 22 (జనం సాక్షి)**

జిల్లా కేంద్రమైన సంగారెడ్డి 65 వ జాతీయ రహదారి పోతిరెడ్డి పల్లి చౌరస్తా నుండి మల్కాపూర్ వెల్లే సర్వీస్ రోడ్ ఇరువైపులా అస్తవ్యస్తంగా వ్యర్థాలు పారవేయడంతో వాటి నుంచి వచ్చే దుర్గంధంతో సమీపంలో ఉన్న కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నెలల తరబడి సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో రోడ్డు పక్కన అలాగే ఉండిపోతున్నాయి. నిత్యం అధికారులు, ప్రజాప్రతినిధులు అటు వైపు నుంచి ఎన్నోసార్లు వెళు_న్నప్పటికీ రోడ్డు పక్కనే ఉన్న వ్యర్థాలను పట్టించుకోకపోవడంతో ఆయా కాలనీవాసులు మండిపడుతున్నారు.

**పట్టణంలో నెలకొన్న పారిశుద్ధ్యం సమస్య...**

సంగారెడ్డి పట్టణంలోని వివిధ కాలనీలలో పారిశుద్ధ్య సమస్య నెలకొంది. ముఖ్యంగా పోతిరెడ్డిపల్లి చౌరస్తా నుంచి మల్కాపూర్ వెళ్లే సర్వీసు రోడ్డు పక్కన గోకుల్ నగర్ అక్షయ కళాశాల వెళ్లే దారిలో, తాహెర్ ఫంక్షనల్ సమీపంలో అలాగే ప్రగతి నగర్ సర్వీస్ రోడ్డుపై ఇష్టానుసారంగా వ్యర్థాలు పారవేయడంతో సమీపంలో నివాసముంటున్న ఆయా కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నెలల తరబడి సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో దుర్గంధం రావడానికి కాకుండా దోమలు, క్రిమి కీటకాలు వాటిపై స్వైర విహారం చేస్తున్నాయి. నిత్యం రద్దీగా ఉండే సర్వీస్ రోడ్డుపై వాహనదారులు కాలినడకన అనేకమంది వెళుతుంటారు. అటువైపు వెళ్ళగానే దుర్గంధ వాసనకు ముక్కు మూసుకొని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ఏ వార్డులో ఏ వీధిలో చూసినా కాల్వల్లో పేరుకుపోయిన మురుగు, చెత్తచెదారాలు దర్శనమిస్తున్నాయి. పురపాలక సిబ్బంది ప్రత్యేకచొరవతో వ్యర్థాలను తొలగించి దోమల బారి నుంచి రక్షించాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు.

మిగతా3లో...

# పెబ్బేరు సంత బాధ్యత నాది

**వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి**




వనపర్తి బ్యూరో మార్చి 22 జనం సాక్షి

వనపర్తి చరిత్రలో సురవరం నుంచి మొదలు పెడితే చివరిగా చిన్నారెడ్డి వరకు ఎమ్మెల్యేలంతా తులసి మొక్కలుగా పూజింపబడితే, పదేళ్ల నియంత పాలన చేసిన ఒకే ఒక్కడు మాత్రం గంజాయి మొక్కల తయారయ్యాడని,అలాంటి గంజాయి మొక్కను పీకి అవతల పడేయాలని, వనపర్తిని కాపాడుకుందాం, వనపర్తిని మార్చుకుందామని, 2023 లో జరిగిన ఎన్నికల్లో ప్రజలను కోరితే పీకి అవతల పరేశారని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పరోక్షంగా విమర్శించారు. ఆదివారం వనపర్తి కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎక్కడో పుట్టి, ఎక్కడో పెరిగి, గత ఐదు సంవత్సరాలు అధికారం అప్పగిస్తే పాలకొండ దగ్గర, దొంగ పిల్లిని కాపలా పెట్టినట్లు నియోజకవర్గంలోని సంపదనంత, దోచుకున్నాడని విమర్శించారు. ప్రస్తుతం జరిగిన ఎమ్మెల్యే ఎంపీ గ్రామ సర్పంచ్ మున్సిపల్ కౌన్సిలర్ల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ మెజారిటీ సాధించిందని, ఆ రిజల్ట్స్ తో మైండ్ దొబ్బి, కొంతమంది పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారని,అలాంటి మాటలు మాకు కూడా మాట్లాడడానికి వచ్చునని, మేం కూడా తెలంగాణ వనపర్తి గడ్డపైనే పుట్టామన్నారు. తామెప్పుడు ఎవరిని అగౌరపరిచే విధంగా మాట్లాడలేదని, కొందరు వెధవలకు వాళ్ళ భాషలోనే చెబితేనే, అర్థం అయ్యేటట్లు ఉందని నేడు ఈ విధంగా మాట్లాడవలసి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, టీపీసీసీ జర్నల్ సెక్రెటరీ నందిమల్ల యాదయ్య, తిరుపతయ్య, పీసీసీ సభ్యులు శంకర్ ప్రసాద్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీతారాముల కల్యాణానికి రారండి..

**పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి..**



పటాన్చెరు మార్చి 22(జనంసాక్షి)

శ్రీరామనవమి పర్వదినం పురస్కరించుకొని ఈనెల 25 తేదీ నుండి 29వ తేదీ వరకు పటాన్చెరు డివిజన్ పరిధిలోని శ్రీ కోదండ సీతారామచంద్రస్వామి దేవాలయంలో నిర్వహించనున్న బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను ఆదివారం ఉదయం దేవాలయం ఆవరణలో పటాన్చెరు శాసన సభ్యులు మహిపాల్ రెడ్డి ఆవిష్కరించారు. దశాబ్దాల చరిత్ర కలిగిన శ్రీ కోదండ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ప్రజలు, భక్తుల సహకారంతో ప్రతి ఏటా ఐదు రోజుల పాటు వేద మంత్రోచ్ఛరణాల మధ్య భక్తుల జయ జయ ధ్వనాలతో స్వామి వారి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈ నెల 27వ తేదీన వేలాది మంది భక్తుల సమక్షంలో అభిజిత్ లగ్న సుముహూర్తమున శ్రీ సీతారామచంద్రస్వామి వార్ల కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించబోతున్నట్లు తెలిపారు. మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్, సపాన దేవ్, మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాయికాడి విజయ్ కుమార్, అర్చక స్వామి నరసింహచార్యులు, సీనియర్ నాయకులు కుమార్ యాదవ్, పృథ్వీరాజ్, అశోక్, వెంకటేష్, ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# డిసిసి కార్యవర్గంలో ఆ ముగ్గురికి స్థానం

- హర్షం వ్యక్తం చేస్తున్న డిసిసి

**అధికార ప్రతినిధి పట్లూరి శ్రీనివాసరావు**

కౌడిపల్లి మార్చ్ 22 (జనంసాక్షి)

మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం కంచన్ పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, పట్లూరి శ్రీనివాసరావుని డిసిసి మెదక్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధిగా నియమించింది. రాయిలాపూర్ మాజీ సర్పంచ్ కుర్మ శేకులుని, డిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమించింది. ఉపాధ్యక్షునిగా వెంకట్రావు పేట్ మాజీ ఎంపీటీసీ సయ్యద్ పాషాను, నియమించారు. డిసిసి అధికార ప్రతినిధి పట్లూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ... పార్టీ కోసం కష్టపడే వారిని పార్టీ కడుపున పెట్టుకొని చూసుకుంటుందన్నారు. పార్టీ కోసం మనం కష్టపడితే మిగతా2లో

# అలుగుల పునరుద్ధరణ వేగవంతం అవ్వాలి



- ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి బ్యూరో మార్చ్ 22 జనం సాక్షి

వనపర్తి పట్టణం 12వ వార్డు రాజు నగరంలోని చెరువు అలుగుల పునరుద్ధరణ వేగవంతంగా పూర్తవాలని, అదేవిధంగా చెరువులోని మురికి నీరును గ్రామం వెలుపల వదిలివేషణ ఏర్పాటు చేయాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, అధికారులను ఆదేశించారు. ఎన్నో సంవత్సరాలుగా సమస్యను విన్నవించిన ఎవరు పట్టించుకోలేదని నేడు మీరు పట్టించుకోని, పునరుద్ధరించడం హర్షించదగ్గ విషయమని, గ్రామస్తులు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామంలో నిర్మించిన పల్లె దావకాన నిరుపయోగ మిగతా2లో



## భక్తిశ్రద్ధల మధ్య సోమనాథ జ్యోతిర్లింగ దర్శనం



రామచంద్రాపురం,మార్చి 22(జనం సాక్షి) : పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని బీహెచ్‌ఈఎల్ టౌన్షిప్‌లో గల శ్రీ వెంకటేశ్వర ఆలయ సముదా యంలో ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 1000 సంవత్సరాల ప్రాచీన సోమనాథ జ్యోతిర్లింగ దర్శనం, రుద్రాభిషేక కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం పెంపొందించేందుకు దోహదపడతాయని తెలిపారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు సోమనాథ జ్యోతిర్లింగ దర్శనం చేసుకుని ఆశీస్సులు పొందారు. కార్యక్రమంలో భారతి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, రామకృష్ణ, రఘునాథ్ రెడ్డి, భాస్కర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## త్రైత్త సిద్ధాంతం క్యాలెండరు ఆవిష్కరణ



ఎర్రవల్లి, మార్చి 22(జనం సాక్షి) : శ్రీ పరాభవ నమ సంవత్సరాన్ని పురస్కరించుకొని త్రైత్త సిద్ధాంతం వారు ఎర్రవల్లి గ్రామ సర్పంచ్ శ్రీమతి అనితకృష్ణసాగర్ గారి ఆధ్వర్యంలో క్యాలండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పెద్దలక్ష్మన్న, భూమా నాగన్న, ముష్టి కృష్ణయ్య, అనంతపురం బట్టల నరసింహ పండ్లదుకాణం పుష్పమ్మ పాల్గొన్నారు.

## అలుగుల పునరుద్ధరణ వేగవంతం అవ్వాలి

ఉండడాన్ని గమనించిన ఎమ్మెల్యే వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే దావఖానను ఉపయోగం లోకి తీసుకురావాలని సూచించారు. వడ్డేవాడలో ఉన్న ఆంజనేయ స్వామి గుడి నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన ఆయన గుడి నిర్మాణ స్వీకారం తనవంతు సహాయ సహకారాలు అందిస్తారని హామీ ఇచ్చారు. ఆంజనేయ స్వామి ఆలయం సమీపంలో ఉన్న పెద్ద మురికి కాలువ ప్రమాదకరంగా ఉందని అధికారులు వెంటనే పరిశీలించి తగిన చర్యలు చేపట్టగానే ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ నక్క రాణి రాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్,న్యాయవాది బుచన్న, మాజీ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నక్కరాజు, వార్డు అధ్యక్షులు గౌడుగు రామకృష్ణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాగిరెడ్డి, కొత్త గొల్ల శ్రీనివాసులు, నరేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కందూరు గోపాల్ , సింగిల్ విండో డైరెక్టర్ సంజీవ్ సాగర్, మాజీ సర్పంచ్ కృష్ణయ్య, వడ్డే శ్రీనివాసులు, ముద్దంగుల రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సంతోషనమ్మకి నివాళులు అర్పించిన మాజీ మంత్రి



వనపర్తి బ్యూరో మార్చ్ 22 జనం సాక్షి

వనపర్తి పట్టణం 2 వ వార్డు నడిమి గేరి కి చెందిన బీఅర్ఏస్ పార్టీ నాయకులు ఉందేకోటి శివ మాతృమూర్తి, ఉందేకోటి సంతోషనమ్మ ఆదివారం అనారోగ్య కారణంగా మరణించారు. విషయం తెలుసుకుని, వారి నివాసానికి వెళ్లి భౌతిక కాయానికి, పూలమాల వేసి ప్రగాఢ సంతాపం చేస్తూ, నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మనోధైర్యం కల్పించారు. మాజీ మంత్రి వెంట జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మాజీ కౌన్సిలర్స్ కాగితాల.లక్ష్మీనారాయణ, బండార్. కృష్ణ, కౌన్సిలర్ మురళి సాగర్,వెంకట్.సాగర్, జోహెబ్ హుస్సేన్, డానియల్, చిట్యాల రాము, సంతోష్, తదితరులు ఉన్నారు. పజిలత్ బేగం కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి పట్టణం 3 వ వార్డు కి చెందిన ప్రజా వైద్యశాల, అంబులెన్స్ డ్రైవర్ సాదిక్ మాతృమూర్తి , పజిలత్ బేగం,ఆకస్మికంగా శనివారం మృతి చెందారు,ఇట్టి విషయం తెలుసుకొని, నేడు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పరామర్శించారు. మాజీ మంత్రి వెంట జిల్లా అధికార ప్రతినిధి,వాకిటి శ్రీధర్, వెంకట్ సాగర్, ఇమ్రాన్, అలీ మియా, తదితరులు పాల్గొన్నారు.

## డిసిసి కార్యవర్గంలో ఆ ముగ్గురికి స్థానం

మన కష్టాన్ని గుర్తించి ఎవరికి ఏ బాధ్యతలు అప్పగించాలో పార్టీ అధిష్టానం చేతుల్లోనే ఉంటుందన్నారు. మాపై నమ్మకంతో మండల స్థాయి నుండి జిల్లా స్థాయి డిసిసి కార్యవర్గంలో చోటిచ్చినందుకు సీఎం రేవంత్ రెడ్డికి, పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్, డిసిసి అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## భారత దేశంలో వాల్మీకి మహర్షికి అరుదైన గౌరవం దక్కింది

**ప్రధాన మంత్రి మోడీకి ప్రత్యేక కృతజ్ఞతలు**

**వనపర్తి బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ**

వనపర్తి బ్యూరో మార్చి 22 జనం సాక్షి

భారత దేశ చరిత్రలో, వాల్మీకి మహర్షికి అరుదైన గౌరవం దక్కిందని,అందుకు కారణమైన,ప్రధాన మంత్రి మోడీకి వనపర్తి బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ ప్రత్యేక



కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు డి.నారా యణ మాట్లాడుతూ శ్రీక్షేత్ర వాల్మీకి ధామ్ పీఠాధీశ్వర్, రాజ్యసభ ఎంపీ బాలయోగి ఉమేష్‌నాథ్ మహారాజ్, న్యూఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిసి, అయోధ్య రామ జన్మభూమి ఆలయ సముదాయంలో, మహర్షి వాల్మీకి ఆలయాన్ని స్థాపించినందుకు, అయోధ్య విమానాశ్రయానికి, అంతర్జాతీయ మహర్షి వాల్మీకి విమానాశ్రయంగా, పేరు మార్చినందుకు ఉమేష్‌నాథ్ మహారాజ్ ప్రధానమంత్రికి ధన్యవాదాలు తెలియజేసారని, అదేవిధంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో వాల్మీకి బోయ కులస్తులను, ఎస్టీ జాబితాలో చేర్చాలని, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని కోరగా, వారు సానుకూలంగా స్పందించారని, తెలియజేస్తూ ఎంపీ బాలయోగి ఉమేష్ నాథ్ మహారాజ్, జూన్ మాసంలో రెండు తెలుగు రాష్ట్రాలలో పర్యటించనున్నాడని పేర్కొన్నారు.

## ఆలయ కమ్యూనిటీ హాల్‌కు భూమి పూజ

- అందరం కలిసి అభివృద్ధి చేసుకుందాం
- ఉమ్మడి జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ నింగిరెడ్డి



నారాయణపేట మార్చి 22(జనం సాక్షి): ఉట్కూర్ మండల కేంద్రంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో కమ్యూ నిటీ హాల్ నిర్మాణానికి ఎంపీ డి కే అరుణ మంజూరు చేసిన రూ.10 లక్షల వ్యయంతో ఆదివారం ఉమ్మడి జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ జి. నింగిరెడ్డి సర్పంచ్ రేణుకా భరత్,మాజీ జెడ్పీటీసీలు అరవింద్, సూర్య ప్రకాష్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాధా కృష్ణగౌడ్ తో కలిసి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు కేటాయించిన ఎంపీ డి కే అరుణకు కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ ప్రాంగణంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణంతో శుభకార్యాలు చేసుకునేందుకు వీలు అవుతుం దని అన్నారు. అందరం కలిసి ఎంపీ సహ కారంతో ఆంజనేయ స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేసుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్రమేష్, జనార్ధన్ రెడ్డి, నర్సింహ గౌడ్, రమేష్, లక్ష్మారెడ్డి, మంగమ్మ తది తరులు పాల్గొన్నారు.

## కార్యకర్త మృతి... పరామర్శించిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి

వనపర్తి బ్యూరో మార్చ్ 22 జనం సాక్షి

వనపర్తి పట్టణం 12వ వార్డు రాజనగరము కు చెందిన సీనియర్ కార్యకర్త రాముల యాదవ్ మృతి చెందారు. విషయం తెలుసుకున్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రాములు యాదవ్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాములు యాదవ్ ,ఇటీవలే అనారోగ్యానికి గురయ్యారని, చికిత్స పొందుతూ ఆకస్మిక మరణానికి లోనైనట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. అనంతరశీ,అదే వార్డుకు చెందిన వడ్డేవాడకు చెందిన కురుమూర్తి ఇటీవల మృతి చెందారు.వారి కుటుంబాన్ని సైతం ఎమ్మెల్యే పరామర్శించి కురుమయ్య చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ నక్క రాణి రాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, న్యాయవాది బుచన్న, మాజీ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నక్కరాజు, వార్డు అధ్యక్షులు గొడుగు రామకృష్ణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాగిరెడ్డి, కొత్త గొల్ల శ్రీనివాసులు, నరేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కందూరు గోపాల్ , సింగిల్ విండో డైరెక్టర్ సంజీవ్ సాగర్, మాజీ సర్పంచ్ కృష్ణయ్య, వడ్డే శ్రీనివాసులు, ముద్దంగుల రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యా రంగం పట్ల పాలకుల మాటలన్నీ నీటి మూటలు

◆ **24న కలెక్టరేట్ ఎదుట ఆందోళన : టిపిటిఎఫ్**

మెదక్, మార్చి 22 (జనం సాక్షి ): విద్యారంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తామని పదే పదే చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి ఈ బడ్జెట్లో 8.2 శాతం మాత్రమే కేటాయించి ఈ రాష్ట్ర ప్రజలను మళ్లీ ఒకసారి నిరాశ పరిచిందని, ప్రభుత్వ నిరంకుశ వైఖరి ని నిరసిస్తూ ఈ నెల 24న కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేపడుతున్నట్లు తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టిపిటిఎఫ్)మెదక్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కొంగోటి యాదగిరి, పి. వెంకట్రామి రెడ్డి లు పిలుపునిచ్చారు. ఆదివారం వారు స్థానిక విలేకర్లతో మాట్లాడారు. ఉపాధ్యాయ సంఘాలు, విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నట్లుగా విద్యా రంగానికి 20 శాతం గానీ, తెలంగాణ విద్యా కమిషన్ సూచించినట్లు 18 శాతం గాని, కనీసం కాంగ్రెస్ పార్టీ తన మ్యానిఫెస్టోలో ప్రకటించినట్లుగా 15 శాతం కూడా బడ్జెట్లో ప్రకటించక పోవడం వలన ప్రభుత్వ మాటలకు చేతలకు పొంతన లేదని అర్థమ వుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలో ప్రైమరీ తరగతుల నిర్వహణ, విద్యార్థుల కిట్, బ్రేక్ ఫాస్ట్ పథకాలను ఈ విద్యా సంవత్సరం నుండి ప్రవేశపెట్టడం జరుగుతుందని ప్రభుత్వం ప్రకటించడం జరిగింది. ఇంత తక్కువ బడ్జెట్ల్ కార ణంగా పథకాలు ప్రకటనలకే పరిమితం అయ్యే ప్రమాదం లేకపోలేదన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, తెలంగాణ పబ్లిక్ స్కూల్, స్కిల్ యూనివర్సిటీ లాంటివి మాట మాటకు పేర్కొనే ముఖ్యమంత్రి ఇంత తక్కువ బడ్జెట్ లో వాటిని ఏ విధంగా అమలు చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ లో విద్యారంగ కేటాయింపులపై పునః పరిశీలన చేసి



మానవ వనరుల అభివృద్ధికి కీలక పాత్ర పోషించే విద్యారంగానికి అధిక బడ్జెట్ కనీసం 15 శాతం ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. బడ్జెట్ లో విద్యారంగానికి జరిగిన అన్యా యాన్ని నిరసిస్తూ ఈ నెల 24 న జిల్లా కలెక్టరేట్ ఎదుట చేపట్టే ఆందోళన కార్యక్రమంలో ఉపాధ్యా యులు తరలిరావాలని వారు పిలునిచ్చారు.

**నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి కృషితో**

# లక్ష ఎకరాల పంటకు నీటి విడుదల

**- కొల్చారం మండలం బిఆర్ఎస్ అధ్యక్షులు రాంపల్లి గౌరీ శంకర్ గుప్తా**

కొల్చారం, మార్చి 22, (జనం సాక్షి): నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి కృషితో మాంజీర పరివాహక ప్రాంతంతో పాటు ఘనాపూర్ ఆయకట్టు కింద సాగు చేస్తున్న మొత్తం లక్ష ఎకరాల పంటకు నీటిని విడుదల జరుగుతుందని అందుకు రైతాంగం తరపున బిఆర్ఎస్ పార్టీ తరపున నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతా లక్ష్మారెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు కొల్చారం మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాంపల్లి గౌరీ శంకర్ గుప్తా సిడిసి మాజీ చైర్మన్ నరేందర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి డిసిఎంఎస్ అరిగే రమేష్ కుమార్, బి ఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు ముత్యం గారి సంతోష్ కుమార్ ఎమ్మార్పీఎస్ నాయకులు పుర్రె ప్రభాకర్ మాదిగ తెలిపారు. మండల కేంద్రమైన కొల్చారం లో ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడారు. ముందస్తు ప్రణాళికలు లేకుండా రైతులు సాగు చేశాక సింగూర్ ప్రాజెక్టు మరమ్మత్తుల దృశ్య నీటిని



కిందికి వదిలిపెట్టి పనులు చేస్తామని ప్రకటించి రైతులను అయోమయానికి గురి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ ముఖ్య నాయకులు వేమారెడ్డి, కరెంట్ రాజా గౌడ్, సర్పంచులు వినోద్ కుమార్, స్వామి, మహేష్ ,మాజీ ఎంపీటీసీ సిద్ధిరాములు ,మాజీ సర్పంచ్ యాదయ్య ,ఆశన్న గారి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

**మూగజీవాలకు వేసవిలో**

# జూరాలే జీవనాధారం..



గద్వాల ప్రతినిధి మార్చి (22) వేసవి కాలంలో తీవ్రమవుతున్న ఎండల కారణంగా గొర్రెలకు నీటి ఎద్దడి (నీటి కొరత) పెద్ద సమస్యగా మారుతోంది. ముఖ్యంగా గ్రామాల్లో చెరువులు, కుంటలు ఎండి పోవడంతో మూగజీవాలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నాయి. ఈ నేపథ్యంలో జోగులాంబ గద్వాల జిల్లాకు ఎటు కృష్ణా నదిపై నిర్మించిన జూరాల ప్రాజెక్ట్ పై నెట్టెంపాడు ఎత్తిపోతల పథకం రైట్ సైడ్ తుంగభద్ర నది పరివాహక ప్రాంతాలలో వేసవిలో ఇటు నెట్టంపాడు అటు తుంగభద్ర నది నీళ్లతో జోగులాంబ గద్వాల జిల్లా అయినా నడిగడ్డ ప్రాంతం వేసవిలో పచ్చదనం ఉండటం మూలంగా గొర్రెలు మేకలు, బర్రెలు , మూగజీవాలకు ఈ ప్రాంతం నీరు, గడ్డికి పుష్కలంగా ఉండడంతో తెలంగాణ ప్రాంతంలోని ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా వనపర్తి నాగర్ కర్నూల్ నారాయణపేట ఈ జిల్లాల నుంచి నడిగడ్డ ప్రాంతానికి గత కొన్ని తమ తమ పశువులను తీసుకొని మూడు మా సాలు ఈ ప్రాంతంలోని ఉండి వర్షాలు మొదలు కాగానే వెళ్లిపోవడం వాటి పెంపకం దారులకు ఇది ఒక మంచి ఆదాయ మార్గంగా వేసవిలో నెల కొంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆయా ప్రభుత్వాల పరిధిలో దేశంలో నీటి కొరతను అధిగమిం చేందుకు నీటితోట్లు రకరకాల గడ్డి విత్తనాలను ఆయా రైతులకు పంపిణీ చేసి మూగజీవాలు తినేందుకు పంపిణీ చేస్తున్నాయి. వేసవి కాలం మొదలైన తరుణంలోనే ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో వర్షాలు పడటం మూగజీవాల మేతకు ఒక 15 రోజులు కలిసి వచ్చే విధంగా ఉంది. జోగులాంబ గద్వాల జిల్లాలో ఆరు లక్షల పైగా గొర్రెలు మేకలు పశు పక్షాలు ఉన్నాయి, ఉమ్మడి పాలమూరు జిల్లా నుంచి ఈ ప్రాంతానికి వేసవి లో వచ్చే జీవాలు 12 లక్షలపై మాటనే, ప్రతి ఏటా జూరాల ప్రాజెక్టు జీవనాధారంగా నడిగడ్డ ప్రాంతానికి ఇతర ప్రాంతాల నుంచి మూడు మాసాలు మేత కోసం రావడం జరుగుతూనే ఉంది. ప్రత్యేక నీటి సౌకర్యం.

**నీటి ఎద్దడి వల్ల గొర్రెలకు కలిగే నష్టాలు, పరిష్కారాలు:**

ఆరోగ్య సమస్యలు: సరైన సమయంలో నీరుఅందకపోతే గొర్రెలు డీహైడ్రేషన్కు గురై బలహీనపడతాయి. తీవ్రమైన ఎండల వల్ల మేత మేయడం తగ్గి, ఆరోగ్య పరిస్థితి విషమించవచ్చు.

నీటి తొట్టెల నిర్మాణం: గ్రామాల్లో, పచ్చిక బయళ్లవద్ద నీటి తొట్టెలను నిర్మించడం లేదా ఉన్నవాటిని మరమ్మతులు చేయడం ద్వారా ఈ సమస్యను కొంతవరకు తగ్గించవచ్చు.

**ముందస్తు జాగ్రత్తలు:**

వేసవి సమీపిస్తున్నతరుణంలో నీటి వనరులు ఉన్న ప్రాంతాలను గుర్తించి, గొర్రెలను అటువైపు మేతకు తీసుకెళ్లడం మంచిది. వేసవి కాలం పూర్తయ్యే వరకు గ్రామాల్లో తాగునీరు,మేత నిర్వహణ: వేసవి కాలంలో గొర్రెలకు తగినంత నీటితో పాటు సరైన పోషకాలు ఉన్న మేత (నేపి యర్ గడ్డి, సుడాన్ గడ్డి వంటివి) అందించడం వల్ల అవి ఆరోగ్యంగా, పెంపకం దారులకు ఆదా యం తగ్గకుండా ఉంటుందని జోగులాంబ గద్వాల పశువైద్య అధికారి డాక్టర్ శివానంద స్వామి తెలిపారు.





# పడకేసిన పారిశుద్ధ్యం

**ఎవరు పట్టించుకోరా...**

ఈమధ్య జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ఓట్ల కోసం తమ కాలనీలో ఎన్నోసార్లు తిరిగి ఓటు వేయించుకున్నారని అపరిశుభ్రత తాండవి స్తుంటే.. ఎవరు పట్టించుకోరా అని కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు. సర్వీసు రోడ్డు వెనకాల ఉన్న ఇండ్లలోకి దుర్వాసన వస్తుందని దోమల బెడద కూడా అధికంగా ఉందని వారు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు వెంటనే వాటిని తొలగించాలని కోరుతున్నారు.

**వ్యర్థాలకు కుండీలు ఏర్పాటు చేయాలి...**

రోడ్డుపైన వ్యర్థాలు వేయకుండా ముఖ్యమైన క్రీడలలో కుండీలు ఏర్పాటు చేయాలని కాలని వాసులు కోరుతున్నారు. ముఖ్యంగా మల్కాపూర్ వెళ్లే సర్వీసు రోడ్డు ఇరువైపులా ఎక్కువగా వ్యర్థాలను పడవేస్తున్నరు. కుండీలు ఏర్పాటు చేస్తే చెత్తను అందులో వేయడానికి అవకాశం ఉంటుంది. ఆదివారం ఆయా కాలనీలలో 'జనం సాక్షి' పరిశీలించగా ఈ విషయాలు వెలుగులోకి వచ్చాయి.

# ముఖ్యమంత్రి ప్రత్యక్ష ప్రసారం విక్షించిన అధికారులు



సంగారెడ్డి, మార్చు 22(జనం సాక్షి) రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన రైతు మహోత్సవం రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రత్యక్ష ప్రసారం ద్వారా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సంగారెడ్డి పోతిరెడ్డిపల్లి రైతు వేదికలో రైతులు వ్యవసాయ అధికారులు కలిసి వీక్షించారు. విక్షించిన వారిలో మండల వ్యవసాయ అధికారి, సహాయ వ్యవసాయ సంచాలకులు, వ్యవసాయ అధికారి, ఉద్యానవన అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి , రైతు సంఘం అధ్యక్షులు రైతులు ఉన్నారు.

# ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయం

నారాయణపేట మార్చి22(జనం సాక్షి): వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు గీత మల్టి స్పెషాలిటి హాస్పిటల్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడంతో డాక్టర్ గీత విశ్వనాథ్ దంపతులను కౌన్స్ లర్ రాఘవేంద్ర ప్రత్యేకంగా అభినందించారు. ఆదివారం సివిల్ లైన్ లో ఏర్పాటు చేసిన చలివెంద్రాన్ని అయన ప్రారంభించారు. ఈసందర్బంగా మాట్లాడుతు ఎండలు ఎక్కువ అవుతున్నందున పేదలతోపాటు ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలి వేంద్రం ఏర్పాటు చేయడం పుణ్యసార్థకమని ప్రతి వార్డులో ప్రధాన కూడలిలో చలివెంద్రాలు ఏర్పాటు చేసేందుకు స్వచ్ఛంద సంస్థ లు మందుకు రావాలని అన్నారు. అనంతరం ప్రముఖ స్త్రీ వైద్య నిపుణురాలు గీత ప్రఖ్యత ల్యాప్రో స్కోపిక్ సర్జన్ విశ్వ నాథ్ మాట్లాడుతు ఎండలు ఎక్కువ ఉన్నందున అత్యవసర పరిస్థితుల్లో తప్ప ఎక్కువ తిరగ రాదనీ దాహం వేసిన వెంటనే మంచినీరు నిమ్మరసం మజ్జిగ కొబ్బరి నీళ్లు లాంటివి తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ థౌసిప్ సునీల్ సిబ్బంది రామకృష్ణ చరణ్ తదితరులు పాల్గొన్నారు





# ఇల్లు కూలిపోయి దిక్కు తోచని స్థితిలో వృద్ధురాలు

**- ప్రభుత్వం అధికారులు స్పందించి ఆదుకోవాలని వేడుకోలు**

చేర్యాల (జనంసాక్షి) మార్చి 22 : చేర్యాల మండలం ఆకునూరు గ్రామ నిరుపేద కుటుంబానికి చెందిన తుంగ పోషవ్వ ఇల్లు శిథిలావస్థకు చేరి ఆదివారం తెల్లవారుజామున కూలిపోయింది. రాత్రి నిద్రిస్తున్న సమయంలో పెంకుటిల్లు కూలిపోవడంతో అప్రమత్తమై ప్రమాదం నుంచి తప్పించుకుంది. గత కొన్ని సంవత్సరాల క్రితమే భర్త బాలయ్య తాటిచెట్టు పైనుంచి పడి మృతి చెందాడు. నాటినుండి వృద్ధాప్యంతో ఉన్న పోషవ్వ ఏ పని చేయలేక పింఛన్ పైనే ఆధారపడి జీవనం సాగిస్తుంది. తన ఇల్లు సైతం కూలిపోవడంతో కన్నీరు మున్నీరయ్యింది. ప్రభుత్వం, అధికారులు స్పందించి ఇల్లు మంజూరు చేసి ఆర్థికంగా ఆదుకోవాలని వేడుకున్నారు.

## బడ్జెట్లో జిల్లాకు మొండి చెయ్యి : సీపీఎం

సంగారెడ్డి టౌన్ మార్చి 22 (జనం సాక్షి)
రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో జిల్లాకు మొండి చెయ్యి చూపిందనీ, బడ్జెట్ ను సవరించి సంగారెడ్డి జిల్లా సమగ్రాభివృద్ధికి 10వేల కోట్ల రూపాయల నిధులు విడుదల చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అన్నారు. ఆదివారం సంగారెడ్డిలో సిపిఎం ఆధ్వర్యంలో బడ్జెట్ పై నిరసన ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు మాట్లాడారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కూతవేటు దూరంలో జిల్లా ఉన్నా అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నర్సింలు, జిల్లా కమిటీ సభ్యులు కృష్ణ, నాయకులు అశోక్, బాలరాజు, విఠల్, సతీష్, అర్జున్, లక్ష్మణ్, గణపతి తదితరులు పాల్గొన్నారు.



# బిసి ఉద్యమానికి నూతన అధ్యయనం

బిసి సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా బి అరవింద్ స్వామి

వనపర్తి బ్యూరో మార్చ్ 22 జనం సాక్షి
బిసి సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా అరవింద్ స్వామి నియామకం, యువశక్తికి ప్రతీకగా నిలిచిందని,బీసీ ఉద్యమానికి, నూతన అధ్యాయం మొదలైందని విశ్లేషకులు భావిస్తున్నారు. బిసి రాష్ట్ర కార్యాలయం లోని, జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ అరుణ్ కుమార్ ,రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు తెలంగాణ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు గా బి అరవింద్ స్వామిని నియమించారు. బీసీ సంక్షేమం సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా అరవింద్ స్వామి,నియామకం రాష్ట్రవ్యాప్తంగా విశేష చర్చనీయాంశంగా మారింది. అతి చిన్న వయసులోనే రాష్ట్ర స్థాయి బాధ్యతలను చేపట్టడం ద్వారా, ఆయన యువ నాయకత్వానికి ప్రతీకగా నిలిచారు. ఈ నియామకం బీసీ ఉద్యమ చరిత్రలో ఒక కీలక మలుపుగా, భవిష్యత్ దిశను నిర్దేశించే నిర్ణయంగా విశ్లేషించబడుతోంది. వనపర్తి జిల్లా నుంచి వచ్చిన అరవింద్ స్వామి, విద్యార్థి దశ నుంచే సామాజిక ఉద్యమాలలో చురుకుగా పాల్గొంటూ, బీసీ వర్గాల హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేశారు. విద్యార్థి ఉద్యమాల్లో ఆయన పోషించిన పాత్ర, సామాజిక సమస్యలపై లోతైన అవగాహన, ప్రజలతో



ఏర్పరచుకున్న బలమైన అనుబంధం, ఆయనను ఈ కీలక బాధ్యతలకు అర్హుడిగా నిలిపాయి. క్రమశిక్షణ, అంకితభావం, సేవా తపన, ఈ మూడు లక్షణాలు ఆయన



నాయకత్వానికి పునాది రాళ్లుగా నిలుస్తున్నాయి. బీసీ సంక్షేమ ఉద్యమం గత కొన్ని దశాబ్దాలుగా, అనేక సామాజిక మార్పులకు కారణమైంది. ముఖ్యంగా ఆర్ కృష్ణయ్య నాయకత్వంలో ఈ ఉద్యమం మరింత బలోపేతమై, అనేక మంది నాయకులను తీర్చిదిద్దింది. రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేసిన పలువురు నాయకులు, తరువాత ప్రజాప్రతినిధులుగా ఎదిగి, ఎమ్మెల్యేలుగా, ఎంఎల్సీ లుగా ప్రజాసేవలో విశేష పాత్ర పోషించారు. యువ నాయకత్వాన్ని ముందుకు తీసుకురావాలనే, దృఢ సంకల్పంతో అరవింద్ స్వామి కి ఈ బాధ్యతలు అప్పగించడం ఒక సానుకూల, దూరదృష్టి గల నిర్ణయంగా భావించవచ్చు. ఈ నియామక ప్రక్రియలో రాజ్యసభ సభ్యులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కృష్ణయ్య, మార్గదర్శకత్వం కీలకంగా నిలుస్తూ,జాతీయ ప్రధాన కార్యదర్శి ర్యాగ అరుణ్, కూడా క్రియాశీలక పాత్ర పోషించి, యువ నాయ కత్వాన్ని ముందుకు తీసుకురావడంలో తన వంతు బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తి ంచారు. సమిష్టి కృషి ఫలితంగా నియామకం సాధ్యమైందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## విద్యా రంగానికి అధిక నిధులు కేటాయించాలి : ఎస్ఎఫ్ఐ

సంగారెడ్డి టౌన్ మార్చి 22 (జనం సాక్షి)
తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో ఆదివారం బడ్జెట్ పత్రాలను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎస్ ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కిందిదొడ్డి సతీష్ మాటాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొన్న ప్రవేశ పెట్టిన రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి మొండి చేయి చూపిందన్నారు. కొఠారి కమిషన్ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి కనీసం 30% నిధులు కేటాయించాలి కానీ తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం గత ప్రభుత్వం మాదిరిగానే విద్యా రంగానికి బడ్జెట్ కేటాయింపుల్లో వివక్ష చూపించిందని స్పష్టంగా అర్థమవుతుందన్నారు. ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి 18 శాతం నిధులు కేటాయిస్తానని మాయమాటలు



చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులో మాత్రం విద్యారంగానికి కేవలంరూ 26,674 (8.22%) మాత్రమే కేటాయించడం వల్ల విద్యారంగాన్ని ఏ విధంగా అభివృద్ధి సాధ్యమవుతుందని మండిపడ్డారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు అర్జున్, నాయకులు రమేష్, రాజు, ప్రవీణ్, కుమార్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## గుండ్లపల్లి గ్రామంలో సీసీ రోడ్లకు శంకుస్థాపన

శివ్వంపేట మార్చి 22 జనంసాక్షి : కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని, అభివృద్ధి అంటేనే కాంగ్రెస్ అని, కాంగ్రెస్ అంటేనే అభివృద్ధి అని టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి పేర్కొన్నారు. శివ్వంపేట మండలం గుండ్లపల్లి గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి తెలంగాణ ప్రభుత్వ ముఖ్య లక్ష్యమన్నారు. గుండ్లపల్లి గ్రామ ప్రజలు ఎదురు చూస్తున్న సీసీ రోడ్ల నిర్మాణం ద్వారా రాకపోకలు సులభమవుతాయని, వర్షాకాలంలో ఎదురయ్యే సమస్యలు తగ్గుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ రోడ్ల నిర్మాణంతో గ్రామంలో పరిశుభ్రత పెరగడంతో పాటు, ప్రజల జీవణ ప్రమాణాలు మెరుగుపడతాయని ఆయన అన్నారు. అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల సహకారం అవసరమని, గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు. స్థానిక సర్పంచ్ మమత నర్సింలు, కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు మాధవరెడ్డి, పులిమామిడి నవీన్ గుప్తా, లక్ష్మీకాంతం, దంతాన్ పల్లి సర్పంచ్ మమత ఆంజనేయులు, గోమారం సర్పంచ్ హైమావతి ఆంజనేయులు, దొంతి ఉప సర్పంచ్ శ్రీనివాస్, వార్డు సభ్యులు, వినోద్, సత్యనారాయణ, దత్తు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# నిరాశపరిచిన బడ్జెట్

**మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి**



మక్తల్, మార్చి 22 (జనంసాక్షి)
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడీ మాత్రమేనని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం మక్తల్ పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు జె. చిన్న హన్మంతు ఆధ్వర్య ంలో తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన రాజకీయ ప్రస్థానంలో మూడుసార్లు ఎమ్మెల్యేగా ఉన్నా, ఇంతటి మోసపూరిత బడ్జెట్‌ను ఎప్పుడూ చూడ లేదని చిట్టెం మండిపడ్డారు. రాజ్యాంగం పట్ల గౌరవం ఉన్నట్లు నటిస్తూ బడ్జెట్ ప్రతులపై డా. బి.ఆర్. అంబేద్కర్ ఫోటోలు ముద్రించి, మరోవైపు రాజ్యాంగానికి వ్యతిరేకంగా 12 మంది ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకుని అంబేద్కర్‌ను అవమానపరిచారని విమర్శించారు. మహిళలను కోటీశ్వరులను చేస్తామని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం, కనీసం పండుగలకు ఇచ్చే చీరలను కూడా సక్రమంగా పంపిణీ చేయలేకపోతోందని ఎద్దేవా చేశారు. ఆరు గ్యారంటీల్లో కేవలం ఫ్రీ బస్సు తప్ప మిగిలినవన్నీ గాలికి వదిలేశారని, రాష్ట్ర నిధులను సూట్‌కేసుల ద్వారా రాహుల్ గాంధీకి మోయడంలోనే ప్రభుత్వం నిమగ్నమైందని ఆరోపించారు. రోడ్ల మరమ్మతుల కోసం 7500 కోట్లు కేటాయించినా, నిబంధనల సాకుతో కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదని, దీనివల్లే నారాయణపేట రోడ్డు పనులు ఆగిపోయాయని తెలిపారు. అలాగే కొడంగల్ ప్రాజెక్టుకు రూ.4215 కోట్లు కేటాయించారు. సీడబ్ల్యూసీ పర్మిషన్ లేకుండానే ప్రజలను మోసం చేస్తున్నారని, భూనిర్వాసితులకు సరైన పరిహారం ఇవ్వడం లేదన్నారు. జూరాల ప్రాజెక్టు గేట్ల మరమ్మతులు కూడా చేయలేని స్థితిలో ప్రభుత్వం ఉందని, కేవలం పోలీసులకు మాత్రమే జీతాలు ఇస్తూ వారి అండతో పాలన సాగిస్తున్నారని విమర్శించారు. గ్రామ పంచాయతీలకు ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని, కేసీఆర్ హయాంలో ఉన్న ట్రాక్టర్లు, డంపింగ్ యార్డులు ప్రస్తుతం నిరుపయోగంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు.

అంతకుముందు నాయకులు మాట్లాడుతూమక్తల్ పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు జె. చిన్న హన్మంతు మాట్లాడుతూ కేసీఆర్ ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల ఆమోదం పొందిందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగాన్ని అనుసరిస్తున్నామని చెబుతూనే కేసీఆర్ ఏర్పాటు చేసిన విగ్రహాన్ని ఇంతవరకు ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నించారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహా గౌడ్ మాట్లాడుతూ 56 శాతం ఉన్న బీసీలకు కేవలం 3.8 శాతం బడ్జెట్ కేటాయించి కాంగ్రెస్ దగా చేసిందన్నారు. ఏటా 20 వేల కోట్లు ఇవ్వాల్సిన చోట కేవలం 12 వేల కోట్లే ఇచ్చారని, బీసీ మంత్రి ఉండి కూడా శాసన సభలో పోరాడలేకపోయారని మండిపడ్డారు. గురుకు లాల్లో విషపూరిత ఆహారం పెడుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ధ్వజ మెత్తారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి.నరసింహ గౌడ్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు చిన్న హన్మంతు, అన్వర్ హుస్సేన్, మన్నాన్, చందాపూర్ అశోక్ కుమార్ గౌడ్, ఈశ్వర్ యాదవ్, జె. సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్‌ల బలోపేతానికి కృషి చేయాలి

**- ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు పులిమామిడి రాజు**



సంగారెడ్డి టౌన్ మార్చి 22 (జనం సాక్షి) ముదిరాజ్ బలోపేతానికి కృషి చేయాలి రాజకీయ రంగంలో ముదిరాజులు ఎదగాలని ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు పులిమామిడి రాజు అన్నారు. ఆదివారం సంగారెడ్డి పట్టణంలోని ముది రాజ్ సంఘ భవనంలో పట్టణ శాఖ ఆధ్వ ర్యంలో నియోజకవర్గంలోని ముదిరాజ్ ప్రజాప్రతి నిధు లలకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సదా శివపేట మున్సిపల్ చైర్మన్ అంజమ్మ సత్య నారాయణ తో పాటు కౌన్సిలర్లు సర్పంచ్ లకు ఘనంగా సన్మానం చేశారు. ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు పులిమామిడి రాజు మాట్లా డుతూ.. ముదిరాజ్ లు రాజకీయంగా మరింత ఎదగాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఎమ్మె ల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు గెలవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పోతిరెడ్డిపల్లి లో ముదిరాజ్ సంఘ భవనం కోసం కృషి చేద్దామని చెప్పారు. అనంతరం సదాశివపేట మున్సిపల్ చైర్మన్ అంజ మ్మతో పాటు కౌన్సిలర్లు సర్పంచ్ లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు చంద్రశేఖర్, అధ్యక్షుడు జనార్దన్, ప్రధాన కార్యదర్శి పిట్టల రమేష్, కోశాధికారి ప్రభాకర్, నాయకులు కోట్లపూర్ శ్రీనివాస్, పూజారి ప్రభాకర్, తిరుమల్, సాయి బాషా, సుగుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మ కమిటీ చైర్మన్‌కు కేంద్ర మంత్రి చేత ఉత్తమ రైతు అవార్డు




చేర్యాల, మార్చి 22 (జనంసాక్షి) : చేర్యాల ఆత్మ కమిటీ చైర్మన్ జక్కుల తిరుపతికి అరుదైన గౌరవం దక్కింది. ఇటీవల హైదరాబాద్ కావాటి గూడాలోని కేసి పుల్లయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా వివిధ రంగాలలో సేవ చేసిన రైతులను గుర్తిస్తూ ఎంపిక చేస్తుంటారు. అందులో భాగంగానే వ్యవసాయ రంగంలో నాటు వరి విత్తనాల గురించి నేటి సమాజానికి తెలియజేస్తూ ఆదర్శ రైతుగా గుర్తింపు పొందిన చేర్యాల ఆత్మ కమిటీ చైర్మన్ జక్కుల తిరుపతిని ఉత్తమ అవార్డుకు ఎంపిక చేశారు. కేంద్ర భారీ పరిశ్రమల శాఖ, ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతి రాజు, శ్రీనివాస్ వర్మ ల చేతుల మీదుగా జాతీయస్థాయిలో కేసీ పుల్లయ్య జాతీయ ఉత్తమ రైతు అవార్డును అందుకున్నారు. వారిని చేర్యాల మండల ప్రజలు, రైతులు అభినందించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే. లక్ష్మణ్, కేసీ పుల్లయ్య ఫౌండేషన్ ట్రస్ట్ ప్రతినిధి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ ప్రజా ప్రతినిధులకు ఘన సన్మానం



సంగారెడ్డి, మార్చు 22( జనం సాక్షి )
సర్పంచ్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన ముదిరాజ్ సర్పంచులు ప్రజా ప్రతినిధులకు ముదిరాజ్ మహాసభ సంగారెడ్డి పట్టణ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఆదివారం సంగారెడ్డిలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సంగారెడ్డి నియోజకవర్గ ప్రజాప్రతి నిధులకు ఆత్మీయ సన్మాన సభ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు హాజరైనారు. ఈ సందర్భంగా సదాశివపేట మున్సిపల్ చైర్మన్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ, వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత రాజు, గారెల గౌరీదేవి తుల్జారాం కౌన్సిలర్ , సాతాని శ్రీశైలం కౌన్సిలర్, గోపన్న గారి వెంకటరమణ కౌన్సిలర్, జి. సంగీత మహేష్, పుల్లంగారి హరి ప్రసాద్, బక్కమంజుల బలరాం, నాగ్సాన్పల్లి సత్యనారాయణ, నాయికోటి లావణ్య మధు , బల్ రామ్ అనిత శ్రీనివాస్‌లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమం ముదిరాజ్ సంఘం గౌరవ అధ్యక్షులు చంద్ర శేఖర్, అధ్యక్షులు తెనుగు జనార్ధన్, ప్రధాన కార్యదర్శి పిట్టల రమేష్, కార్యదర్శి వీర్నాలా ప్రభాకర్ పాల్గొన్నారు.

## సీఎం సభకు తరలిన చేర్యాల రైతులు



చేర్యాల (జనంసాక్షి) మార్చి 22 : సిద్దిపేట జిల్లా నర్మేట గ్రామంలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరవుతున్న సీఎం రేవంత్ రెడ్డి సభకు ఆదివారం చేర్యాల పట్టణంతో పాటు మండ లంలో అన్ని గ్రామాల నుంచి రైతులు, కాంగ్రెస్ శ్రేణులు బస్సులలో భారీగా తరలివెళ్లారు.

## గొర్ల మందల దొంగలను పట్టుకున్న పోలీసు సిబ్బంది



మాగనూర్ (జనం సాక్షి): మాగనూరు మండలం లో కారును పట్టుకున్న పోలీసు ఇబ్బందులు మాగనూరు పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్ అర్జున్ నాయక్, కానిస్టేబుల్ కృష్ణ ప్రసాద్, నరసింహ హోంగార్డు, తిరుపతి రెడ్డి హోంగార్డ్ కలిసి తేదీ 21.03.2026 రోజు పెట్రోలింగ్ రాత్రి పెట్రోలింగ్ చేస్తుండగా తేదీ 22.03.2026 రోజు రాత్రి అందాజ 01.30 గంటలకు మాగనూరు శివారులో కొత్తపల్లి గ్రామానికి గ్రామానికి వెళ్ళు దారిలో గొర్ల మందను ఉంచిన ప్రదేశంలో ఒక బూడిద రంగు గల బ్రేజా కారు వెనుక వైపు నుండి నెంబర్ ప్లేట్ కనిపించకుండా నలుపు రంగు స్టిక్కర్ పెట్టుకొని అక్కడ దొంగతనం చేయుటకు ప్రయత్నిస్తూ అనుమానాస్పదంగా తిరుగుతూ వారిని గమనించిన కారులో ఉన్న డ్రైవర్ కారును ఆపకుండా అతివేగంగా అజాగ్రత్తగా ఇతరులకు హాని కలిగించే విధంగా భయంకరంగా వెళు చుండగా అట్టి కారును పోలీసు వారు వెంబడించగా కారు రాయచుర్ వైపు వెళ్ళుచు కృష్ణ చెక్పోస్టు దాటిన తర్వాత యూటర్న్ తీసుకుని మరల మాగనూరు వైపు వస్తున్న క్రమంలో ఆ కారును పోలీసు వారు వెంబడిస్తూ పోలీస్ స్టేషన్లో డ్యూటీలో ఉన్న ఉమేష్ గౌడ్ హెడ్ కానిస్టేబుల్ , సాయికుమార్ కానిస్టేబుల్ కు సమాచారం ఇవ్వగా వారు పోలీస్ స్టేషన్ సమీపంలో రోడ్డుపై ఒక లారీని బస్సు ని ఆపి ఉంచగా అట్టి కార్ డ్రైవర్ అతివేగంగా వచ్చి వెనక నుండి బస్సును ఢీ కొట్టి కారు నుండి దిగి పారిపోతుండగా అతన్ని పట్టుకోవడానికి వెళ్లిన హెడ్ కానిస్టేబుల్ ఉమేష్ గౌడ్ ను అడ్డగించి బలంగా చేతులతో దొబ్బి తన విధులకు ఆటంకం కలిగించి పారిపోయినాడు ఇట్టి దానిలో హెడ్ కానిస్టేబుల్ ఉమేష్ గౌడ్ కు రోడ్డుపై బలంగా కింద పడగా తలకు వెనుక వైపు , ఎడమ మోచేతుకు బలమైన రక్త గాయాలైనవి. అట్టి కారును పరిశీలించి నలుపు రంగు స్టిక్కర్ను తొలగించి చూడగా కార్ నెంబర్ ఖూ 36 చీ 6734 గా ఉంది కావున దొంగతనం చేయడానికి ప్రయత్నించి పారిపోతున్న వ్యక్తిని పట్టుకోవడానికి వెళ్లి ఉన్న విధుల్లో ఉన్న హెడ్ కానిస్టేబుల్ ఇమేజ్ గౌడ్ ను అడ్డగించి తన విధులకు ఆటంకం కలిగించి అతనిని రోడ్డుపై దొబ్బి అతని తలకు మోచేతులకు గాయాలు కలిగించిన గుర్తు తెలియని వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు ఇవ్వనైనది ఇచ్చిన ఫిర్యాదు పై మాగనూరు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు పి అశోక్ బాబు కేసు నమోదు చేయడమైనది.

## బోర్గం వాగులో ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకున్న పోలీసు కానిస్టేబుల్



మగనూర్ (జనం సాక్షి): మాగనూరు మండలం నేరడగం గ్రామం శివారులో గల బోర్గం వాగు దగ్గర అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లు పట్టుకున్న పోలీసు సిబ్బంది వివరలోకి వెళ్ళగా మాగనూరు పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తున్న కానిస్టేబుల్ కృష్ణ ప్రసాద్, హోంగార్డు నరసింహ, రాత్రి పెట్రోలింగ్ ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్ అర్జున్, తిరుపతి రెడ్డి లు కలిసి తేదీ 21.03.2026 రోజు రాత్రి అందాజా 11 గంటల సమయంలో నేరేడుగా గ్రామ శివారులో గల బూర్గం వాగు దగ్గరకు వెళ్ళగా అక్కడ కొందరు వ్యక్తులు ఒక ట్రాక్టరూ లో ఇసుక నింపుతూ కనిపించారు వారు పోలీసు వారిని చూసి ట్రాక్టర్ లో గల ఇసుకను ఖాళీ చేసి పారిపోయినారు వెంటనే పోలీసు వారు ట్రాక్టర్ ను పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఇసుక తరలిస్తున్న వ్యక్తి పేరు తెలుసుకోగా లక్ష్మణ్ o/శీ హనుమంతు, వయసు:- 56 ఎముఖీం, కులం బోయ వృత్తి డ్రైవర్ , దుప్పల్లి గ్రామము , కడేచూరు మండలము యాదగిరి జిల్లా కర్ణాటక రాష్ట్రం అని తెలిపినాడు ఇచ్చిన ఫిర్యాదు పై మాగనూరు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి అశోక్ బాబు కేసు నమోదు చేయనైనది.

## సమాచార హక్కు చట్టం బోర్డుపై...ఆర్డీవో బదిలీ అయినా మారని పేరు




మల్దకల్ మార్చి 22 (జనంసాక్షి) జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం-2005 బోర్డుపై అప్పిలేట్ అధికారినిఎల్ అలివేలు బదిలీ అయిన ఇంకా బోర్డుపై పేరు ఉన్నది. గద్వాల ఆర్డిఓ శ్రీనివాసరావు ఉన్నప్పటికీ ఆయన పేరు మరిచిపోయారు. అప్పిలేట్ అధికారి శ్రీనివాసరావు పేరు ఉండాల్సి ఉండగా ఇంకా బదిలీ అయిన అధికారి పేరు ఉండడం జరిగింది. బదిలీ అయిన అధికారి పేరు ఉండడంతో పలువురు చర్చించుకున్నారు.

## రైతు భరోసా నిధులు విడుదలపై వీడియో కాన్ఫరెన్స్

మల్దకల్ మార్చి 22 (జనంసాక్షి)
మండల కేంద్రంలోని రైతువేదికలో ఆదివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలంగాణ రైతు మహోత్సవం సభకుముఖ్య అతిథిగా వచ్చిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అధ్యక్షత జరిగిన ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవ ఆయిల్‌పామ్ రిఫైనరీ శంకుస్థాపన ముఖ్యమంత్రి స్వహస్తాలతో ప్రారంభించిరైతు బరోసా నిధులు విడుదల చేశారు.ఇందుకు గాను 3,600 కోట్లను బటన్ నొక్కి రిలీజ్ చేశారు.మిగితా 45 రోజులలో 3 విడతలలో రూ. 9 వేల కోట్లు అకౌంట్ లో జమ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేశారు. బిజ్వారం రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ లో గ్రామ సర్పంచ్ శైలజ శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్ ఝాన్సీరాణి, మాజీ ఎంపీపీ సత్యరెడ్డి పాల్గొనగా, ఈ కార్యక్రమంలో మల్దకల్ సర్పంచ్ చిట్టెమ్మ గోపాల్ ,పెద్దొడి సర్పంచ్ రామకృష్ణ, ఉపసర్పంచు సత్యమ్మ,వార్డు సభ్యులు మండల వ్యవసాయ అధికారి కె.రాజశేఖర్,వ్యవసాయ విస్తరణ అధికారులు వి.రాహుల్ పైలట్, కిషోర్ కుమార్,ఏపీఎం భీమ్సేన్ రైతులు పాల్గొన్నారు.





## ఇబ్రహీంపూర్‌లో సిసి రోడ్ పనులు ప్రారంభం

మునిపల్లి, మార్చు 22 (జనం సాక్షి) : మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో ఆదివారం సీసీ రోడ్డు పనులను మార్కెట్ కమిటీ చైర్మన్ మంతూర్ సుధాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సహాయ సహకారాలతో ఆందోల్ నియోజకవర్గం లోని అన్ని గ్రామాలలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగు తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ అశోక్, ఉప సర్పంచ్ మొయినుద్దీన్ , కాంగ్రెస్ నాయకులు ఖమ్మం పల్లి సంగమేశ్వర్, షేక్ అలీ, దత్తుగౌడ్, రియాజుద్దీన్, రాములు గౌడ్,మున్నూరు ప్రభు, లింగమయ్య,అప్సర మియా, ,అక్రమయ్యా, కుమార్, ఇషాక్,ప్రభాకర్, షేక్ యాదుల్,మొహమ్మద్ అనీఫ్ ,ఎల్ యాదయ్య, శ్రీరాములు పాల్గొన్నారు.

## నేటి నుండి వార్డు సభ్యులకు ప్రత్యేక శిక్షణ

### - ఇన్చార్జి ఎంపీడీఓ నరేష్ కుమార్

న్యాల్ కల్, మార్చ్ 22, (జనం సాక్షి) : జిల్లా పంచాయతీ రాజ్ అధికారుల ఉత్తర్వుల మేరకు మండలంలోని వార్డు సభ్యులకు ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వనున్నట్లు మండల ఇంచార్జ్ ఎంపీడీఓ, పర్యవేక్షకులు నరేష్ కుమార్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 23 నుండి 28 వరకు స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. మండలంలోని 38 గ్రామ పంచాయతీలు,112 వార్డు సభ్యులకు గాను తొలి విడతగా 13 గ్రామ పంచాయతీలకు చెందిన వార్డు సభ్యులకు శిక్షణ ఇవ్వనున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు మండలంలోని అమీరాబాద్, ఆత్నూర్, బసంతపూర్, చాల్కి, చీకుర్తి, చినిగేపల్లి, డప్పుర్, గణేష్పూర్, గంగ్వార్, గుంజేటి, హద్నూర్, హుమ్నాపూర్, ఇబ్రహీంపూర్ గ్రామ పంచాయతీల వార్డు సభ్యులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. వార్డు సభ్యులు శిక్షణ కార్యక్రమానికి విధిగా హాజరవ్వాలని ఇంచార్జ్ ఎంపీడీఓ తెలిపారు.

## ముగిసిన కాశీ విశ్వేశ్వరస్వామి ఉత్సవాలు



చౌటకూర్, మార్చి 22 (జనం సాక్షి): చౌటకూర్ మండల కేంద్రంలోని ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని మొదలైన జాతర ఉత్సవాలు నేటి వరకు మూడు రోజుల పాటు జాతర కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. గురువారం అట్టహాసంగా ఏర్పాటైన ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు ధ్రజారోహణం అభిషేకం తో ఉత్సవాలు ప్రారంభం కాగా జాతర ఉత్సవాలలో భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకొని ఆలయంలో పూజ కార్యక్రమాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. శుక్రవారం ఉత్సాహాలలో భాగంగా రెండవ రోజు బోనాలు ఊరేగింపు అగ్నిగుండాలు కార్యక్రమంలో జోగిని మహిళల పూనకాలు భక్తులకు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అదే రోజు జాతరకు హైదరాబాద్ నుంచి ప్రత్యేకంగా అదే మండల గ్రామానికి చెందిన సర్పంచ్ పర్కల రామ్ రెడ్డి కళాకారులను రప్పించి తెలుగు వారి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. శనివారం ఆలయ సమీపంలో గోపాల కాలువలు, మధ్యాహ్నం బండ్లు, తిరిగాయి ఆలయ ఆవరణంలో శివసత్తులతోపాటు వివిధ గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. మూడు రోజులపాటు జరిగిన జాతర మహోత్సవాలు ఆదివారం ఘనంగా ముగించాయి. పచి బండ్లు , పోతురాజు విన్యాసాలతో కార్యక్రమాలు జరిగి, తెల్లవారుజామున లంకా దహనం చేపట్టారు. సర్పంచ్ పార్కల రాంరెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వర్కల రమేష్, మాజీ ఉప సర్పంచ్ రామా గౌడ్, మల్లికార్జున్ గౌడ్, గ్రామ వార్డు మెంబర్లు స్థానిక పెద్దలు, గ్రామ వార్డు మెంబర్లు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## కాలు కోల్పోయిన బాలుడికి రూ. లక్ష ఆర్థికసాయం

### మాజీ పిఏసిఎస్ చైర్మన్ ఉర్మిళ రామ్ రెడ్డి ఉదారత



నారాయణఖేడ్: మార్చి 22 (జనం సాక్షి) మండల పరిధిలోని సంజీవనరావుపేట గ్రామానికి చెందిన సారా కార్తీక్ (15) ప్రమాదంలో కాలు కోల్పోయిన ఘటన పట్ల స్పందించిన మాజీ పిఏసిఎస్ చైర్మన్ ఉర్మిళ రామ్ రెడ్డి ఆదివారం రూ. లక్ష ఆర్థిక సాయం అందజేశారు. హార్వెస్టర్ ట్రాక్టర్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కార్తీక్ కుడి కాలు తొలగించాల్సి రావడంతో కుటుంబం తీవ్ర ఇబ్బందుల్లో పడింది. నిరుపేద కుటుంబానికి చెందిన తమ కుమారుడు ఇలాంటి పరిస్థితికి గురవడంతో ప్రభుత్వం కూడా సహాయం చేయాలని తల్లిదండ్రులు సారా యాదయ్య, సాయమ్మ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా స్పందించిన ఉర్మిళ రామ్ రెడ్డి బాధిత కుటుంబానికి ఆర్థికంగా తోడ్పడటంతో గ్రామస్థులు ఆయనను అభినందించారు. కష్టకాలంలో ప్రజలకు అండగా నిలవడం ఆయన సహజ స్వభావమని గ్రామస్తులు పేర్కొన్నారు. అదేవిధంగా గతంలో గానుగాపూర్ దైవదర్శనానికి వెళ్లి కారు ప్రమాదానికి గురైన బిరాదర్ ప్రతాప్ కి రూ. 50 వేల, మరణించిన గౌని నాగరాజ్‌లకు రూ. 35 వేల ఆర్థిక సాయం అందజేసిన విషయాన్ని గ్రామస్థులు గుర్తుచేశారు. గ్రామ మాజీ సర్పంచ్ నర్సింలు, యాదయ్య, బాల్‌రెడ్డి, రాజు, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుబానికి ఆర్థిక సహాయం



తూప్రాన్ మార్చి 22 (జనం సాక్షి): ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త చెంది బాలా గౌడ్ కుటుంబానికి కార్యకర్తలు అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించారు. మనోహరాబాద్ మండల పరిధిలోని ముప్పిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త బాలాగౌడ్ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న గజ్వేల్ నియోజకవర్గ పార్టీ ఇంచార్జి ప్రతాప్ రెడ్డి ఆదేశాలతో ముప్పిరెడ్డిపల్లి వార్డు సభ్యులు సాదు సత్యనారాయణ మూల అరుణ్,నరాల రమేష్,లక్ష్మణ్ యాదవ్, శివ,శ్రీకాంత్ కార్యకర్తలు కలసి బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు.

## మోసపూరిత హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి



### మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి

నారాయణఖేడ్ మార్చి 22 (జనం సాక్షి) కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిందని మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి విమర్శించారు. ఆదివారం పట్టణంలో ని బిజెపి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పండిట్ దీన దయాళ్ ఉపాధ్యా య ఏకాత్మ మానవ దర్శనం, వారి ఆలో చనలు, సేవా భావం ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను కూడా ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో విఫలమై ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. రాష్ట్రంలో పలు అవకతవకలు జరుగుతున్నాయని, రాబోయే రోజుల్లో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి కార్యకర్త బూత్ స్థాయిలో కష్టపడి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపుని చ్చారు. జిల్లా కార్యదర్శి అరుణ్ రాజ్, అసెంబ్లీ కన్వీనర్ రజినీకాంత్, మండల అధ్యక్షులు దశరథ్, నిజానంద్ రెడ్డి, అనిల్ రెడ్డి, శంకర్ రావు పాటిల్, ప్రధాన కార్యదర్శులు సచిన్, కానికేందర్, అరవింద్, సాయందర్, మాజీ సర్పంచ్ విఠల్, సీనియర్ నాయకులు నాగిరెడ్డి, నాగిరెషం, బేతయ్య, ప్రతాప్ పాటిల్, గోపాల్ రెడ్డి, అశోక్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మల్కాపూర్‌లో ప్రపంచ జల దినోత్సవం




తూప్రాన్ మార్చి 22 (జనం సాక్షి): రైతులకు బోరు బావుల వద్ద స్టోరేజ్ నీట్ కోసం రీఛార్జి సోకు పిట్లను 30,000తో బాలవికాస్ స్వచ్ఛంద సంస్థ ఉచితంగా నిర్మించి ఇస్తుందని మల్కాపూర్ సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ తెలిపారు. ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా తూప్రాన్ మండలం మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో నీటి ప్రాముఖ్యతపై సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ బాలవికాస్ సౌజన్యంతో గ్రామస్తులతో ర్యాలీ చేపట్టారు. రైతులకు సంబంధించిన బోరు బావుల వద్ద నీటి స్టోరేజ్ కోసం రీఛార్జ్ సోక్ ఫీట్లను 30 వేల రూపాయల వ్యయంతో బాలవికాస్ స్వచ్ఛంద సంస్థ ఉచితంగా నిర్మిస్తుందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ పిలుపునిచ్చారు. బాలవికాస్ కోఆర్డినేటర్ రాజ్ కుమార్, పాలక వర్గ సభ్యులు జిన్న కృష్ణ, పిట్ల వేణు, మన్నె తిరుపతి, రైతులు పాల్గొన్నారు.



## సీసీ రోడ్డు పనులు ప్రారంభం

అల్లాదుర్గం మార్చి 22 (జనంసాక్షి) మండల పరిధిలోని లోని బహిరన్ దిబ్బలో నూతన సీసీ రోడ్డు పనులను మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొప్పుల శేశారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుభాష్ రావు,జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బలరాం, జిల్లా కాంగ్రెస్ నాయకులు బాలకిషన్, గ్రామ సర్పంచ్ వీరప్ప, ఉపసర్పంచ్ శ్రీకాంత్, నాయకులు చేన్నప్ప, ప్రభు,భక్కయ్య,పాపయ్య, యాదయ్య,బస్వరాజ్ ,నాగరాజ్ పాల్గొన్నారు.

## పంపిణీకి సిద్ధంగా 560 యూరియా బస్తాలు

### – ఏవో అభినాష్ వర్మ

న్యాల్ కల్, మార్చ్ 22, (జనం సాక్షి) : న్యాల్ కల్ లోని డీసీఎంఎస్ రైతు సేవా కేంద్రంలో 560 యూరియా బస్తాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి అభినాష్ వర్మ ఆదివారం ఓ ప్రకటనలు తెలి పారు. సోమవారం ఉదయం నుంచి పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా రైతులు వారి వారి పంట పొలాల్లో సాగు చేసిన పం టల ఆధారంగానే యూరియాను కొనుగోలు చేసుకోవాలని, సాగు చేసిన పం టలకు బదు లుగా (చెరకు) సాగు చేస్తున్నట్లు యూరి యాను కొనుగోలు చేస్తే.. ఖరీఫ్‌లో రైతులకు యూరియా పంపిణీ చేయడం ఇబ్బందిగా మారిన ఉందని రైతులకు సూచించారు.

## ఘనంగా రథోత్సవం

### – గ్రామ సర్పంచ్ పుట్లగళ్ల మోహన్ ఉప సర్పంచ్ బాంచే వీరేశం

కుల్చారం, మార్చి 22, (జనం సాక్షి): కొల్చారం మండలంలోని వరిగుంతం గ్రామ ంలో గ్రామ దేవతల రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఉగాది పండుగను పురస్కరించుకొని రంగురంగుల పూలతో రథాన్ని అలంకరించి పురవీధుల గుండా డప్పు చప్పుళ్ల మధ్య రథోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# నిద్రావస్థలో మైనింగ్, రెవెన్యూ శాఖలు

## కొల్లగొడుతున్న ప్రభుత్వ ఆదాయం





రాజాపూర్, మార్చి, 22(జనంసాక్షి) : మండల పరిధిలోని రాయపల్లి శివారులో దుందుభి వాగు పొడువునా ఇష్టానుసారంగా ఫిల్టర్ ఇసుక స్థావరాలు. ప్రభుత్వానికి రావాలసిన మైనింగ్ రాయల్టీని మైనింగ్, రెవెన్యూ శాఖల నిర్లక్ష్యంతో ఎగవేస్తున్నారా ! లేక ప్రభుత్వానికి చెల్లించాల్సిన రాయల్టీ రుసుంలో సగం తీసుకొని మైనింగ్, రెవెన్యూ అధికారులే ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారా అని పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. దుందుభి వాగుకు ఒకవైపు మట్టి నుండి ఫిల్టర్ ఇసుక తయారీ, మరోపక్క మట్టితో ఇటుక బట్టీలు వీరెవరు మైనింగ్ రాయల్టీ ప్రభుత్వానికి చెల్లించరు. కానీ రాత్రింబవళ్ళు మట్టిని తోడేస్తుంటారు. ఇదంతా పట్టపగలు దర్జాగా రావాణ కొనసాగుతుంది. అంటే అధికారులకు రాజకీయ నాయకులు హుకుం జారీ చేస్తున్నారా ? లేక అధికారులే రాజకీయ నాయకుల మెప్పుకోసం ఈ మట్టి మాఫియాకు సహకరిస్తున్నారా ? అని పలువురు చర్చించుకుంటున్నారు.

## వనపర్తి జిల్లా ఫైన్ ఆర్ట్స్ డెవలప్మెంట్ కమిటీ డైరెక్టర్‌గా యశ్వంత్ మాస్టర్




వనపర్తి బ్యూరో మార్చ్ 22 జనం సాక్షి తెలంగాణ సారస్వత పరిషద్ హైదరాబాద్ లో జరిగిన ఏఐ ఈఎఫ్ టఅఫ్రికా ఇండియా ఎకా నమీ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నూతనం గా, వనపర్తి జిల్లా ఫైన్ ఆర్ట్స్ డెవలప్మెంట్ కమిటీ డైరెక్టర్‌గా యశ్వంత్ మాస్టర్ నూతనంగా ఎన్నికయ్యారు. లలిత కళల పట్ల యశ్వంత్ మాస్టర్‌కు ఉన్న మక్కువ, గత కొన్ని సంవత్సరాలుగా వారు కళ రంగంలో చేస్తున్న సేవలను, గుర్తించి గతంలో అనేక రాష్ట్రాలలో వివిధ డాన్స్ కంపిటీషన్లలో పాల్గొని ఉత్తమ ప్రతిభకనపర్చి అనేక అవార్డులు అందుకున్న, యశ్వంత్ మాస్టర్ ను గుర్తించి ఫౌండేషన్ ఉన్నత స్థాయి ప్రతినిధులు ఈ బాధ్యత అప్పగించారు. ఈ సందర్భంగా యశ్వంత్ మాస్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలోని గ్రామీణ కళాకారులు అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే, నా ప్రధాన లక్ష్యమని, జిల్లాలోని నృత్యం పట్ల ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రపంచానికి పరిచయం చేసేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు. నాకు ఈ గొప్ప అవకాశం కల్పించిన ఏఐఈఎఫ్ యజమాన్యానికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు అని యశ్వంత్ మాస్టర్ తెలిపారు... ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఏఐఈఎఫ్ ఫౌండర్ డాక్టర్ ఎం. కతిర్ వెల్,నేషనల్ డైరెక్టర్ డాక్టర్. రేవతి ప్రసాద్, తెలంగాణ స్టేట్ డైరెక్టర్ డాక్టర్ ఎస్.కె సిరాజ్ పాల్గొన్నారు.

## రథోత్సవం, ఉత్సవ విగ్రహ ప్రతిష్టాపన





కొల్హారం, మార్చి 22, (జనం సాక్షి): కొల్హారం గ్రామంలో వెలసిన శ్రీ కాళికాదేవి అమ్మవారి ఆలయంలో ప్రతీ ఏటా జరిగే ఉగాది ఉత్సవాల్లో భాగంగా రథోత్సవం మరియు ఉత్సవ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం ఆదివారం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం 7:00 గంటల నుండి ప్రారంభమైన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఉత్సవ విగ్రహ ప్రతిష్టాపన వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య శాస్త్రోక్తంగా అమ్మవారి ఉత్సవ విగ్రహ ప్రతిష్టాపన యజ్ఞ హోమాదులు జరిగాయి. సర్వాంగ సుందరంగా అలంకరించిన రథంపై అమ్మవారు కొలువుదీరి గ్రామంలో ప్రధాన వీధుల గుండా రథం తిరగడం జరిగింది. భక్తుల జై కాళికా దేవి స్మరణలతో కొల్హారం వీధులు మారుమోగాయి. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో విచ్చేసిన భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు, అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ అమ్మవారి కృపాకటాక్షాలతో గ్రామం సుభిక్షంగా ఉండాలని కోరారు. ఆలయ కమిటీ సభ్యులు కమ్మరి శ్రవణ్ చారి ,దుర్గాప్రసాద్ చారి , దశరథం చారిఅశోక్ చారి, క్రిష్ణమూర్తి చారి, కరుణాకర్ చారి, పాండురంగ చారి, వడ్ల ప్రభాకర్ చారి వడ్ల క్రిష్ణమూర్తి చారి, వడ్ల శ్రీనివాస్ నర్సింలు చారి మురళి చారి,వడ్ల బ్రహ్మం, వీరస్వామి చారి,ఎల్లయ్య చారి,శివకుమార్ చారి, కావేశ్వర్ ,హరీశ్, ఈశ్వర్,సాయికిరణ్, సంతోష్,నవీన్,భూమేష్ ,రఘు, గ్రామపెద్దలు యువకులు గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

చేర్యాల (జనంసాక్షి) మార్చి 22 : చేర్యాల పట్టణానికి చెందిన 1989- 90 సంవత్సరపు 10తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. చిన్ననాటి స్నేహితులు ఒకే వేదికపై కలుసుకొని నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఆత్మీయంగా పలకరించుకుని సంతోషంగా గడిపారు. కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవ స్థాన తాజా మాజీ డైరెక్టర్ కాటం శ్రీనివాస్‌ను ఘనంగా సన్మానం చేశారు.

## ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి భూమి పూజ



వెల్దండ మార్చి 22 (జనంసాక్షి) : వెల్దండ మండల కేంద్రంలోని శివుని గుట్టపై గల శివాలయం సమీపంలో శ్రీ ఆంజనేయస్వామి ఆలయానికి ఆదివారం భూమి పూజ చేశారు. దాతలు వెల్దండ గ్రామానికి చెందిన గంగాపురం గణేష్ (పంచాయతీ కార్యదర్శి), గంగాపురం సురేష్ (ఆర్మీ) ల సహకారంతో నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆలయాల నిర్మాణంతోనే ఆధ్యాత్మికత, భక్తి భావం పెరుగుతుందని, దైవచింతన మనిషిని సన్మార్గంలో నడిపిస్తుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మసిగుండ్ల వెంకటేష్, కోట్ల శేఖర్, మట్ట శేఖర్ గౌడ్, సంపంగి రామస్వామి, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు



వెల్దండ మార్చి 22 (జనంసాక్షి) : ప్రైవేటు బస్సు - ద్విచక్ర వాహనం ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన చోటుచేసుకుంది. మండలంలోని పెద్దాపూర్ గ్రామ శివారులో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం శేరిగూడ బొద్రాయి పల్లి గ్రామానికి చెందిన అంబటి రాజశేఖర్, మహేందర్ ద్విచక్ర వాహనంపై శ్రీశైలం వైపునకు వెళుతున్నారు. ఈ క్రమంలో శ్రీశైలం నుంచి హైదరాబాద్ వైపునకు వెళుతున్న ఓ ప్రైవేటు బస్సు ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై ఉన్న రాజశేఖర్, మహేందర్ కు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు శతగాత్రులను అంబులెన్స్ సహాయంతో కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం వారిని హైదరాబాద్ కు తరలించడం జరిగింది.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

అమరచింత, మార్చి 22 (జనం సాక్షి) మండల పరిషత్ కార్యాలయంలో శనివారం కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు 81చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి హాజరై మాట్లాడుతూ మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. పేదింటి ఆడపిల్లలకు పెండ్లికి కల్యాణ లక్ష్మి పథకం ఎంతో సహాయంగా ఉంటుందన్నారు. అర్హులైన వారికి రాజకీయాల కతీతంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. రాబోయే రోజుల్లో ఆత్మకూరు రూపురేఖలు మారుస్తామన్నారు. అలాగే ఆత్మకూరు పట్టణంలో ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశంలో మంత్రి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ నాగమణి వైస్ చైర్మన్ నల్గొండ శ్రీనివాసులు మార్కెట్ కమిటీ చైర్మన్ ఎండి రామతుల్లా డిసిసి జిల్లా కార్యదర్శి పార్టీ మండల అధ్యక్షుడు పరమేష్ పట్టణ కౌన్సిలర్లు తిరుపతయ్య పాల్గొన్నారు.



# తిప్పడంపల్లిలో చత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ





అమరచింత ఆత్మకూర్ జనం సాక్షి మండల కేంద్రంలోని తిప్పంపల్లి గ్రామంలో రాష్ట్ర క్రీడలు పాడి పశువర్ధక శాఖ మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ఆత్మకూరు మండలం లో తిప్పడంపల్లి గ్రామంలో చత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ చేశారు. కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఈ సభలో మంత్రి మాట్లాడుతూ గ్రామంలో పెద్ద ఎత్తున శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులను మంత్రి అభినందించారు శివాజీని తన తల్లి జిజియా భాయ్ మొదటి గురువు అయి ఎలా అయితే యోధుడిగా అదే విధంగా మన పిల్లలను సన్మార్గం లో నడిపించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు చత్రపతి శివాజీ స్ఫూర్తిగా బానిస బతుకులకు వ్యతిరేకంగా ఆత్మాభిమానంతో బ్రతకాల్సిన అవసరం ఉందన్నారు మొగులుల నిరాశ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన శివాజీ మహారాజుని ఇంకా వెయ్యి సంవత్సరాలైనా శివాజీని ఈ గడ్డ మరవపోదన్న రాజ్యము సైనికులు చిన్నవే అయినా ముక్కు వోని ధైర్యంతో తన సైనికులను నడిపించిన ఘనత శివాజీ దన్నారు.నిరంకుశ ఎదురోడి నిలబడిన మహనీయులను స్మరించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దేశం కోసం ధర్మం కోసం పాటుపడిన శివాజీ మహారాజ్ ని చూచి యువత నేర్చుకోవాలని మంత్రి అభిప్రాయపడ్డారు కుల పరంగా మతాల ఆధారంగా దేశాన్ని విభజించొద్దని పలికారు ప్రాణం ఉన్నంతవరకు నా ప్రాంతా అభివృద్ధికి పాట పడుతున్న నని మంత్రి తేల్చి చెప్పారు. ఇంకా అక్కడక్కడ ఉన్న త్రాగునీటి సమస్యను త్వరలోనే తీరుస్తానని హామీ ఇచ్చారు.ప్రతి యువకుడు కన్న తల్లిదండ్రులను ఉన్న ఊరుని మరవకూడదని ఉపదేశం చేశారు. యువతఆలోచన విధానాల్లో మార్పు రావాలి ఉద్ఘాదించారు. గ్రామ సర్పంచ్ సుచిత్రమ్మ ఉప సర్పంచ్ గట్టు యాదవ్ ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా వనపర్తి డి సి సి కార్యదర్శి తులసి రాజు యాదవ్ గ్రామ యువకులు కే అంజి కే రవి బాలకృష్ణ కే వెంకటేశు డి సురేష్ పరమేష్ ఆటో గుర్రం రమేష్ ఉప్పరి శివ రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగలకు అన్ని పార్టీలలో సముచిత స్థానం కల్పించాలి

– మాదిగల ఐక్యవేదిక మండల అధ్యక్షుడు దూళ్ళ సామేల్



వెల్దండ మార్చి 22 (జనంసాక్షి) : వెల్దండ మండలంలోని మాదిగలకు అన్ని రాజకీయ పార్టీలలో సముచిత స్థానం కల్పించాలని మాదిగల ఐక్యవేదిక మండల అధ్యక్షుడు దూళ్ళ సామేల్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. మండలంలో 8 వేలకు పైగా మాదిగల జనాభా ఉందని, మాదిగలను కేవలం ఓటు బ్యాంకు బ్యాంకు గానే చూడకుండా అన్ని రాజకీయ పార్టీలలో సామాజిక స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. మాదిగలను రాజకీయంగా తక్కువ అంచనా వేస్తే.. ఎన్నికల సమయంలో మేము ఏంటో నిరూపిస్తామని అన్ని పార్టీలను హెచ్చరించారు.

## ఉద్యోగుల హామీలు నెరవేర్చాలి : తపస్



పాపన్నపేట, మార్చి 22 (జనంసాక్షి) : ప్రభుత్వం గతంలో ఉద్యోగ,ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తపస్ మెదక్ జిల్లా కోశాధికారి మంగ నర్సింలు ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మేనిఫెస్టో లో ప్రకటిం చిన విధంగా పీఆర్సీతో పాటు 5 డీఏ లను ప్రకటించి,పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశ పెట్టాలన్నారు. పిఆర్సీ 33 నెలలు,డిఏ 30 నెలలు ఆలస్యం అయిందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వీటిని తొందరగా విడుదల చేయని పక్షంలో తపస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టాల్సి వస్తుందన్నారు.



## సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

అల్లాదుర్గం మార్చి 22 (జనంసాక్షి) మండల పరిధిలోని లోని బహిరన్ దిబ్బలో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొప్పుల శేశారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుభాష్ రావు,జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బలరాం, జిల్లా కాంగ్రెస్ నాయకులు బాల కిషన్, గ్రామ సర్పంచ్ వీరప్ప, ఉపసర్పంచ్ శ్రీకాంత్, నాయకులు చేన్నప్ప, ప్రభు, భక్కయ్య,పాపయ్య, యాదయ్య, బస్వరాజ్, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశానికి హాజరైన నాయకులు



అల్లాదుర్గం మార్చి 22 (జనంసాక్షి) : మండల పరిధిలోని బహిరన్ దిబ్బ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశానికి మండల కాంగ్రెస్ నాయకులు హాజరైనారు.

కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శేషారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుభాష్ రావు, బాలకిషన్, బలరాం, చంద్ర శేఖర్, గ్రామ సర్పంచ్ వీరప్ప,ఉప సర్పంచ్ శ్రీకాంత్, నాయకులు చెన్నప్ప ,ప్రభు,మహేష్, పాపయ్య, రాజు ,యాదయ్య, ఆంజనేయులు ,మల్లయ్య ,బస్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్లో రైతులకు, బీసీలకు తీరని అన్యాయం

– అందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతికిరణ్



రేగోడ్,మార్చి22(జనంసాక్షి): అసెంబ్లీ బడ్జెట్లో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు, బీసీలకు తీరని అన్యాయం చేసిందని అందరూ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ అన్నారు. ఈ సందర్భ ంగా ఆదివారం మండల కేంద్రమైన రేగోడ్ లోని మాజీ వార్డ్ మెంబర్ అంజా గౌడ్ కూతురు కుమా రుడు నూతన వస్త్రధారణ కార్య క్రమంలో పాల్గొని అనంతరం రేగోడ్ లోని సర్దార్ పటేల్ నివాసంలో పార్టీ కార్యకర్తలతో కలిసి భేటీ అయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎకరానికి పదిహేను వేలు రైతు బరోసా ఇస్తామని కనీసం కేసీఆర్ ప్రభుత్వంలో ఇచ్చినంత కూడా చేత కావడంలేదని ఎద్దేవా చేసారు.అనంతరం సర్దార్ పటేల్ ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సుంకె రమేష్, పీఏసీఎస్ చైర్మన్ రాజు యాదవ్, చౌదర్పల్లి సర్పంచ్ సురేందర్,మాజీ కోఆప్షన్ మెంబర్ మొయిజుద్దీన్, రేగోడు బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రాచోటి సుభాష్, మాజీ ఎంపీటీసీ నర్సింలు, మాజీ సర్పంచ్ నర్సింలు,చంద్రశేఖర్, వీరారెడ్డి, రాములు,భూమిరెడ్డి పాల్గొన్నారు.

## హామీని అమలు చేసిన డప్పూర్ సర్పంచ్ జగదాంబ



న్యాల్ కల్, మార్చ్ 22, (జనం సాక్షి) : పంచాయతీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు హామీని అమలు పరిచారు మండలంలోని డప్పూర్ గ్రామ సర్పంచ్ జగదాంబ. రంజాన్ పర్వదినం శుభ సందర్భంగా స్థానిక మజీద్ కమిటీ కార్యవర్గానికి ఆదివారం రూ:11000 నగదును అందజేశారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల (సర్పంచ్) ఎన్నికల్లో.. తనను సర్పంచ్ గా గెలిపిస్తే విజయదశమి, క్రిస్మస్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి, రంజాన్ వేడుకలకు ఆర్థిక సహాయంగా రూ:11000 అందజేస్తానని హామీ ఇచ్చారు. డిసెంబర్ మాసంలో జరిగిన క్రిస్మస్ వేడుకలకు ఆర్థిక సాయం అందించగా.. తాజాగా రంజాన్ వేడుకకు రూ:11000 అందజేశారు. కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కిరణ్ కుమార్ గౌడ్, స్థానికులు అన్నయ్యప్ప, రాజు, కాజా మియా, జమీర్, రామ్ రెడ్డి, బాబు, ఇసాక్, ఇస్మాయిల్, తదితరులు పాల్గొన్నారు.

## మహాకరుణ యాత్ర

- శాఖాహారమే మానవుల ఆహారం

- పిరమిడ్ పీచూవల్ సొసైటి మెదక్

కొల్చారం, మార్చి 22, (జనం సాక్షి): కొల్చారం మండలంలోని పోతంశెట్టిపల్లి గ్రామంలో జంతు సామ్రాజ్యాన్ని కి ఇక పూర్ణ స్వతంత్రం ఇద్దాం జంతు సామ్రాజ్యాన్ని స్వేచ్ఛగా బ్రతకనివ్వడమే నిజమైన మానవత ధర్మమని పి గోవర్ధన్ (పిరమిడ్ పీచువల్ సొసైటీ మెదక్) తెలిపారు. జంతు వద అన్నదే మానవాళి పాపకర్మ జంతు మాంస బక్షణ అన్నదే సకల రోగులకు మూల కారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సాయగౌడ్ స్వామి దాస్ విజయ అరుణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

